# 28

# మేల్కొలుపు – దేవుని పిలుపు

## (8:2, 6-13)

సైన్యంలో పని చేసేవారికి యిష్టంకాని పనుల్లో ఒకటి: వారిని తెల్లవారక ముందు మేల్కొల్పడానికి ఊదే బూర. ఈ పాఠం మేల్కొలుపు – దేవుని పిలుపుకు సంబంధించింది. "నీవు లేవాలి – నీవు లేవాలి – నీవు ఉదయాన్నే లేవాలి" అనే బాకా నాదం సైనికులకు ఏలాగు యిష్టముండదో, ఆలాగే జనులు అట్టి దైవికమైన మేల్కొల్పు పిలుపును యిష్టపడరు.

మన గత పాఠంలో, ఏడుగురు దూతలు ఏడు బూరలు పట్టుకున్న సంగతి పరిచయం చేయబడ్డాం:

> అంతట నేను దేవునియెదుట నిలుచు ఏడుగురు దూతలను చూచితిని; వారికి ఏడు బూరలియ్యబడెను.
>
> అంతట ఏడు బూరలు పట్టుకొనియున్న ఆ యేడుగురు దూతలు ఊదుటకు[1] సిద్ధపడిరి (8:2, 6). (పేజీ 24 చూడు.)

దైవప్రేరేపితం కాని యూదుల అపొకలిప్టిక్ సాహిత్యం – దేవుని యెదుట నిలిచిన ఏడుగురు ప్రధాన దూతలను గూర్చి మాట్లాడుతుంది[2] గనుక 2వ వచనం దైవప్రేరేపితం కాని పారంపర్యాన్ని సూచిస్తున్నట్టు కొందరు కామెంటేటర్స్ అభిప్రాయపడ్డారు.[3] రెండింటిలోను "ఏడు" అని ఉన్నందునను, ప్రకటనలో తరచుగా "దేవుని యెదుట"[4] అని ఉన్నందునను, "ఏడుగురు దూతలు దేవుని యెదుట నిలిచియున్న" అనే ప్రయోగం ప్రత్యేకమైన ప్రాధాన్యతను సూచింపకపోవచ్చు. ఏడుగురు దూతలు ఏడు బూరలు ఊదవలసియుంది, యివి లభ్యమయ్యే ఉన్నాయి. నొక్కి పలికేది దూతల మీద కాదు, బూరల మీద.

### అక్కర కలిగియున్నందున – దేవుడు మేల్కొల్ప ప్రయత్నిస్తున్నాడు

సీనాయి కొండ మీద ధర్మశాస్త్రమియ్యబడినప్పుడు, ప్రజలు బూర ధ్వనిని విన్నారు (నిర్గమకాండము 19:16–19). ప్రజలను సమకూర్చడానికి, హెచ్చరికలు వినిపించడానికి, ప్రత్యేకమైన సంఘటనలను ప్రకటించడానికి మోషే రెండు వెండి బూరలను చేయించాడు (సంఖ్యాకాండము 10:1–10). కడకు, బూర ఊదడమనేది ప్రభువు దినపు భావనలో – ప్రభువు తీర్పులోనికి వచ్చే భావనలోని అంతర్గత భాగంగా మారిపోయింది (యెషయా 27:13; యోవేలు 2:1; జెఫన్యా 1:16; జెకర్యా 9:14; మత్తయి 24:31). ప్రభువు

యొక్క చివరి దినాన్ని గూర్చి నేను ఆలోచించినప్పుడు, "కడ బూరను" గూర్చి నేను తలంచుతుంటాను (1 కొరింథీయులకు 15:52 [KJV]; 1 థెస్సలొనీకయులకు 4:16 చూడు).

బూర ఊదడం యొక్క ప్రాథమిక ఉద్దేశం శ్రద్ధను కోరుకొనుట.[5] ప్రకటన 8నుండి 11వరకు, బూరలు రెండు ప్రత్యేకమైన ఉద్దేశాలను నెరవేర్చాయి: మొదటిది, దేవుని ప్రజలకు విజయాన్ని ప్రకటించడానికి పరిశుద్ధుల ప్రార్థనలకు ఫలితంగా బూరలు ఊదబడ్డాయి. భూమిమీద పడవేయబడిన అగ్నిని అవి వెంబడించాయి (8:3, 5). క్రైస్తవులను, క్రైస్తవేతరులను బాధించిన ముద్రలవలె గాక (ఉదాహరణకు, 6:9–11 చూడు), ఏడు బూరల యొక్క ప్రభావం "భూమిపై" పడెను (8:5, 7) – అంటే, "నొసళ్లయందు దేవుని ముద్రలేని మనుష్యులకే" (9:4). ఏడు బూరలను గూర్చి మొదటి శతాబ్దపు పాఠకులు చదివినప్పుడు, యెరికో వద్ద గొప్ప విజయంలో ఉపయోగింపబడిన ఏడు బూరలను వారు తలంచియుండవచ్చు (యెహోషువ 6:4, 5, 20).

8నుండి 11వరకు ప్రకటనలోని బూరల ఉద్దేశం మారుమనస్సు లేనివారిని హెచ్చరించుటకు. యెహెజ్కేలు 33లో హెచ్చరించుటకు బూరలు ఉపయోగింపబడినట్టు బైబిలులో ఉదాహరణ కన్పిస్తుంది. బైబిలు (యివ్వబడుతుండిన) దినాల్లో పట్టణపు ప్రాకారములపై కావలివారు ఉండేవారు. శత్రువు సమీపిస్తున్నట్టు ఏ కావలివాడైనా కనుగొనినట్టయితే, పట్టణంలో ఉన్నవారిని హెచ్చరించడానికై బూర ధ్వని చేయబడేది. అతడు బూర ఊదగా, జనులు అలక్ష్యం చేసియున్నట్టయితే, వారి రక్తాపరాధము వారి తలలపైననే ఉంటుంది. మరోవైపు, అతడు బూర ఊదడంలో తప్పిపోయినట్టయితే, వారి మరణం విషయంలో అతడు అపరాధిగా ఎంచబడేవాడు (యెహెజ్కేలు 33:1–6).[6]

ప్రకటన 8నుండి 11వరకు ఉపయోగింపబడిన బూరల ప్రధానమైన ఉద్దేశం హెచ్చరించడానికని నేనెందుకు చెప్పుతున్నాను?[7] మొదటిగా, ఇది కార్యము యొక్క లక్ష్యంగా సూచింపబడింది. 8:7–12లో (9:15, 18 చూడు) "మూడవ" అనే పదం 12 సార్లు ఉపయోగింపబడింది. ప్రకటనలో భిన్నము లేక భాగమునకు అర్థం – "భాగమే కాని పూర్ణము కాదని."[8] Homer Hailey యిలా అన్నాడు: " 'మూడవ భాగము' పెద్ద భాగాన్నే గాని పూర్తి నాశనాన్ని సూచించదు; జీవితం యింకా సాధ్యమౌతుంది."[9] తీర్పు పాక్షికమైనది, కేవలం శిక్షించడమనేది ఏకైక ఉద్దేశం కాదు. రెండవది దీని చర్చనీయాంశం హెచ్చరించుటయని ఆరవ ముద్ర వెంట వచ్చిన దైవప్రేరేపిత వ్యాఖ్యానం తెలుపుతుంది:

> ఈ దెబ్బలచేత చావక మిగిలిన జనులు, దయ్యములను, చూడను విననునడువను శక్తిలేనివై, బంగారు వెండి కంచు రాయి కర్రలతో చేయబడిన తమ హస్తకృతములైన విగ్రహములను పూజింపకుండ విడిచిపెట్టునట్లు మారుమనస్సు పొందలేదు. మరియు తాము చేయుచున్న నరహత్యలును మాయమంత్రములును జారచోరత్వములును చేయకుండునట్లు వారు మారుమనస్సు పొందినవారు కారు (9:20, 21).

"మారుమనస్సు పొందలేనివారిని" గూర్చి నొక్కి చెప్పి, భక్తిహీనులైన మనుష్యులు

మారుమనస్సు పొందవలెనని ప్రోత్సహించుటయే బూరల యొక్క ఉద్దేశం. “దేవుని తీర్పులు మనుష్యులను తమ మోకాళ్లమీదికి ఒరుగునట్లు చిత్రించబడ్డాయి. నిర్ణయించుకునే సమయం మిగిలియుండగా అది బహు ఆలస్యం కాకుండా చూచుకోవాలి” అని George Ladd తీర్మానం చేశాడు.[10] దేవుని తక్షణమైన ఉద్దేశం నాశనం చేయడం కాదు, క్రమపరచడానికే. శిక్షించడానికి ఎలాగో మారుమనస్సుకు కూడ ఆయన అంతే అక్కరగలవాడై యున్నాడు. G. B. Caird యిలా రాశాడు,

> [బూరలచే ప్రకటించబడిన తెగుళ్లు] మానవ పాపం మీద దేవుని తీర్పైయున్నది, కాని ఆయన అంత్య తీర్పు కాదు. మారుమనస్సుకు మనుష్యులను నడిపించడానికి అవి ఉద్దేశింపబడియున్నాయి. దేవుడు తన విశేషాధికారాన్ని చేబూని ఏలనారంభించి నప్పటినుండి అపవిత్రమైనవి శాశ్వతంగా బహిష్కరింపబడతాయని ఏడవ బూర ఊదినప్పుడు, అప్పుడు అప్పుడు మాత్రమే మారుమనస్సు పొందే ద్వారం మూయబడుతుంది. “భూమిని పాడుచేసేవారిని నాశనం చేసే సమయమది” (xi. 18), శీలాన్ని మార్చుకొనడానికి యికను ఏమీ అవకాశంలేక బహు ఆలస్యమైపోతుంది ... (xxii. 11). అయితే అప్పటివరకు పరలోక సంబంధమైన బూరలు శబ్దం చేయకుండా మానవు.[11]

క్రైస్తవులను హింసించేవారి శీలాన్ని గూర్చి నేను ఆలోచిస్తుండగా, దేవుడు వారికి మారుమనస్సు పొందే అవకాశం యిచ్చాడని నేను ఆశ్చర్యపోయాను. ఏదియెలాగున్నా, అబద్ధ బోధ చేసే యెజెబెలుకు దేవుడు “మారుమనస్సు పొందుటకు సమయమిచ్చినట్టు” ముందుగా చూచాం (2:21). “కోపించుటకు నిదానించుట” అంటే అర్థమేమో దేవుడు ప్రదర్శిస్తునే యున్నాడు (యాకోబు 1:19; KJV). దేవుడు మనతో ఓరిమిగలవాడై ఉన్నందుకు ఆయనకు స్తోత్రములు! (రోమా 2:4; 9:22; 1 తిమోతి 1:16; 1 పేతురు 3:20; 2 పేతురు 3:9, 15).

బూరల మీద పాఠంలో, బూరలు హెచ్చరించడానికని నేను నొక్కి చెప్పుతాను. మా ప్రాంతాల్లో, ప్రజలు రేడియోల ద్వారా, టెలివిజన్ ప్రకటనల ద్వారా హెచ్చరింపబడుతు ఉంటారు. వేరే ప్రాంతాలలో గంటలు కొట్టడం ద్వారా హెచ్చరింపబడతారు. మరియొక ప్రాంతాలలో వీధులలో పరుగెడుతూ ప్రకటన చేయుట ద్వారా ప్రజలు హెచ్చరింప బడతారు. యోహాను దర్శనంలో, హెచ్చరించే విధానం బూరలు ఊదడం.[12]

## దేవుడు జనులను - మరల మరల మేల్కొల్ప ప్రయత్నిస్తాడు (8:7-12)

ఈ పాఠంలో, మనం మొదటి నాలుగు బూరలను చదువుదాం. మిగిలిన మూడు బూరలు రాబోయే పాఠంలో చర్చించుదాం.

మొదటి నాలుగు బూరలు కూడ (మొదటి నాలుగు ముద్రలవలెనే) సన్నిహిత సంబంధం కలిగియున్నాయి: మొదటి నాలుగు బూరలు మనుష్యులను పరోక్షంగా తాకాయి – చివరి మూడు బూరలు, మనుష్యులను ప్రత్యక్షంగా బాధించాయి (9:3, 4 చూడు).

పైగా, మొదటి నాలుగు బూరలు ప్రకృతి సంబంధమైన లోకాన్ని కొంత భాగం మట్టుకు పాడు చేశాయి. ఆ దినం, మనుష్యులు ప్రకృతిని నాలుగు భాగాలుగా విభజించారు: భూమి, సముద్రము, మంచి నీరు, ఆకాశపు శక్తులు.[13] మొదటి నాలుగు బూరలు ఊదినప్పుడు, ఆ నాలుగు విభాగాలు బాధింపబడ్డాయి.

భూమిమీద నాశనం చేసే శక్తులు విసిరి వేయబడే వర్ణనను మనం చూస్తుండగా, ఐగుప్తు మీద పడిన పది తెగుళ్లు – ప్రత్యేకించి మొదటిది (నీళ్లు రక్తముగా మారుట), ఏడవది (ఆకాశమునుండి అగ్ని, వడగండ్లు), మరియు తొమ్మిదవది (భూమిమీద చీకటి కమ్మడం) మనకు గుర్తు చేయబడింది (నిర్గమకాండము 7:20, 21; 9:23–25; 10:21–23).[14] ఇది తప్పక సంభవాల కలయిక కాదు. సమాజానికిని, దేవుని ప్రజలకును మధ్య ప్రధానమైన మొదటి సంఘర్షణ ఐగుప్తులో జరిగింది. మేలు, కీడులకు మధ్య తీవ్ర అభిప్రాయ భేదానికి ఐగుప్తు నకలుగా మారింది (ప్రకటన 11:8 చూడు).

దేవుడు పది తెగుళ్లు పంపడానికి గల ఉద్దేశానికిని, ఏడు బూరలలో గల ఆయన ఉద్దేశానికిని మధ్య సమాంతరాన్ని గీయవచ్చు: ఒక విధంగా, ఇశ్రాయేలీయులను బాధించినందుకు తెగుళ్లు ఐగుప్తును శిక్షించినట్లున్నా, ఇశ్రాయేలీయులను ఫరో పోనిచ్చేలా ఒప్పించడమే వాటి ప్రాథమిక ఉద్దేశమై ఉంది. Eugene Peterson యిలా రాశాడు, “నిర్గమము తెగుళ్లు కేవలం ఫరోను యిబ్బంది పెట్టడానికే కాదు, అతని మనస్సు మార్చుకొనడానికి, మారుమనస్సు కలిగించడానికి దండన విధించెడివి గాక, శుద్ధీకరించునవై యున్నాయి.”[15] బూరలు కూడ పాపులను మారుమనస్సు పొందేలా రేపడానికే.[16]

**మొదటి బూర:**

**భూమిపై విపత్తు (7 వ.)**

మొదటి బూర ఊదినప్పుడు ఏమి సంభవించిందో 7వ వచనం చెప్తుతుంది:

> మొదటి దూత బూర ఊదినప్పుడు రక్తముతో మిళితమైన వడగండ్లును అగ్నియు[17] పుట్టి భూమిపైన పడవేయబడెను; అందువలన భూమిలో మూడవ భాగము కాలిపోయెను, చెట్లలో మూడవ భాగమును కాలిపోయెను, పచ్చగడ్డియంతయు కాలిపోయెను (7 వ.). (పేజీ 25 చూడు.)

ఏడవ తెగులు మనకు గుర్తు చేయబడింది:

> … యెహోవా ఉరుములను వడగండ్లను కలుగజేయగా పిడుగులు భూమిమీద పడుచుండెను. … అలాగు వడగండ్లును వడగండ్లుతో కలిసిన పిడుగులును బహు బలమైనవాయెను. … ఆ వడగండ్లు ఐగుప్తుదేశమందంతట మనుష్యులనేమి జంతువుల నేమి బయటనున్నది యావత్తును నశింపచేసెను. వడగండ్లు పొలములోని ప్రతి కూరను చెడగొట్టెను, పొలములోని ప్రతి చెట్టును విరుగగొట్టెను (నిర్గమకాండము 9:23–25).[18]

“వడగండ్లును వడగండ్లతో కలిసి పిడుగులును బహు బలమాయెను” అనడంలో మెరుపులతో కూడినదైయుండవచ్చు.

నిర్గమకాండం యొక్క ఏడవ తెగులుకును ప్రకటనలోని మొదటి బూరకును ఎక్కువ సంబంధం ఉంది: రెండింటి సందర్భంలోను వడగండ్లును అగ్నియు భూమిపై పడవేయ బడ్డాయి. అవి చెట్లను పొలములోని ప్రతి కూర మొక్కను గడ్డిని నాశనం చేశాయి. ఏడవ తెగులు (ఐగుప్తులో) ఆర్థిక స్థితిని బహు ఎక్కువగా దెబ్బ తీసింది. మొదటి బూర యొక్క పరిస్థితి కూడ అదే: ప్రకటన 8లోని చెట్లలో పండ్ల చెట్లు కూడ నిశ్చయంగా చేర్చబడి ఉంటాయి.[19] దాన్యము, ద్రాక్షలు వంటి పంటలు కాలిపోయాయి. బీడు భూముల నాశనం పాలు, మాంసము, ఉన్ని యొక్క ఉత్పత్తిని దెబ్బతీసి ఉంటాయి.

ఏదియెలాగున్నా, ఏడవ తెగులుకును మొదటి బూరకును మధ్య వ్యత్యాసముంది: మొదటి బూర ఊదినప్పుడు వడగండ్లును అగ్ని కంటె ఎక్కువ భూమిమీద పడింది. అది ''రక్తముతో మిళితమైన వడగండ్లును అగ్నియు" అస్పష్టమైన చారిత్రక రెఫరెన్సును కొన్నిసార్లు కామెంటరీలు ప్రస్తావించుతాయి. సహారా ఎడారిలోని ఎర్ర యిసుక గాలిలోనికి లేచిపోయి వర్షపు చినుకులతో కలిసి "ఎర్రని వర్షంగా" కురిసిందని అంటారు. ఈ అసాధారణమైన సంభవం ప్రకటన 8:7లోని అలంకారాన్ని ప్రభావితం చేసి ఉండవచ్చునని వారు తెలుపుతారు. ఓక్లహోమా ఈశాన్య ప్రాంతంలో పెంచబడిన మావంటివారికి "ఎర్రని వర్షం" అనేదానికి సంబంధించి ప్రాచీన చరిత్ర మీద ఆధారపడనవసరం లేదు. ఎర్రటి దుమ్ము సుడి తిరిగిన మేఘాల్లోనికి చేరి వర్షపు తుఫానులతో మోదుకుంటాయి. ఎర్రని బురద వర్షించడం మేము చూచాం. మేము చూడనిదేమంటే – ఆకాశము రక్తాన్ని కురిపించడం. ఎర్రని యిసుకతో కలిసిన వర్షాన్ని యోహాను చూడలేదు; ఎర్రని బురద ఆకాశంనుండి పడినట్టు అతడు చూడలేదు; ఆకాశంనుండి రక్తం పోయబడినట్టు అతడు చూచాడు. నీవు బయట నిలబడ్డావనుకో, మెరుపులు తళతళలాడుతూ, మహా పెద్ద వడగండ్లు రాళ్లు భూమిని దంచుతున్నాయి, వేడిగా, అతుక్కునే రక్తం నీ ముఖంలోనుండి బయటికి వస్తుందనుకో. ఆలాటి భయానకమైన పటం ఆత్మ ప్రేరేపణవలన చిత్రింప బడింది.

ఏడవ తెగులుకును మొదటి బూరకును మధ్య గల బహు ప్రధానమైన వ్యత్యాస మేమంటే – ఏడవ తెగులు "ఐగుప్తు దేశమందంతట ... బయటనున్న యావత్తును నశింపజేసెను" (నిర్గమకాండము 9:25ఎ). మొదటి బూరయైతే భూమిమీదనున్న మూడవ భాగం చెట్ల రకాలను కాల్చివేసింది[20] ఇవి కేవలం పాక్షిక తీర్పులని జ్ఞాపకముంచుకో. "దైవికమైన ఉగ్రత దృశ్యం కనికరము యొక్క నిరీక్షణతో పొదును పెట్టబడింది."[21]

**రెండవ బూర:**

**సముద్రము మీద విపత్తు (8, 9 వచనాలు)**

> రెండవ దూత బూర ఊదినప్పుడు అగ్నిచేత మండుచున్న పెద్ద కొండవంటిది ఒక్కటి సముద్రములో పడవేయబడెను.[22] అందువలన సముద్రములో మూడవ భాగము రక్తమాయెను. సముద్రములోని ప్రాణముగల జంతువులలో మూడవ భాగము చచ్చెను, ఓడలలో మూడవ భాగము నాశనమాయెను (8, 9 వచనాలు). (పేజీ 26 చూడు.)

"మండుచున్న కొండచే" కామెంటేటర్స్ ఆకర్షితులయ్యారు. బబులోను నాశనాన్ని సూచించడానికి యిలాటి అలంకారమే పాత నిబంధనలో ఉపయోగింపబడినట్టు కొందరు అంటారు (యిర్మీయా 51:24, 25). తటాలున లేచి పైకి వచ్చిన Vesuvius (లావా) కొద్ది కాలం క్రిందట పాంపే సమాధి చేయబడి, నేపుల్స్ ఖాతాన్ని[23] జన నివాసం లేకుండ చేసిన దానినుండి ఈ సింబాలిజం వచ్చినట్టు కొందరు తలంచుతారు. పత్మాసు ద్వీపానికి[24] సమీపంలో చురుకుగా ఉండిన అగ్ని పర్వతాలచే యోహాను ప్రభావితం చేయబడినట్టు మరి కొందరు నమ్ముతారు. ఏదియెలాగున్నా, "అగ్నిచేత మండుచున్న పెద్ద కొండ సముద్రములో పడవేయబడెను" అని యోహాను అనలేదు. గాని, "పెద్ద కొండవంటిది ఒకటి సముద్రములో పడవేయబడెను అని అన్నాడు." "అగ్నితో మండుతున్న కొండవంటిదని మాత్రమే నేను దేనిని పిలువగలనో" అని Barclay తర్జుమా అంది.[25] యోహాను ఏమి చూచాడో మనకు నిశ్చయంగా తెలియదు. అది పెద్ద విశేషమేమీ కాదు. "గొప్ప కొండ వంటిది" ఏదో ఒకటి, ఉద్రేక పూరితమైన ప్రభావం కొరకు ఏర్పాటు చేయబడిన ఒక వస్తువు.[26]

"పర్వతం" (పెద్ద కొండ) అనేది కాదు అక్కడ ప్రధానమయ్యింది, కాని సముద్రంపై దానికున్న ప్రభావమే:[27] "సముద్రములో మూడవ భాగము రక్తమయ్యింది; సముద్రములో ప్రాణము గల జంతువులు (ప్రాణులలో) మూడవ భాగం చచ్చాయి; ఓడలలో మూడవ వంతు నాశనమయ్యాయి." మొదటి తెగులు గుర్తొస్తుంది: "(మోషే) ... తన కఱ్ఱను పైకెత్తి ఏటినీళ్లను కొట్టగా ఏటి నీళ్లన్నియు రక్తముగా మార్చబడెను. ఏటిలోని చేపలు చచ్చెను ..." (నిర్గమకాండము 7:20, 21).

క్రొత్త నిబంధన (రచనలో ఉన్న) కాలంలో, తమ జీవనం కొరకు జనులు ఎక్కువగా సముద్రం మీద ఆధారపడేవారు. సముద్రపు ఒడ్డున ప్రధానమైన జనాభా కేంద్రాలుండేయి. దేశములు వర్తకం కొరకు సముద్రముపై ఆధారపడి ఉండేవి. చేపల పరిశ్రమ ఆహారమునకు ప్రధానమైన మూలం. తటాలున ఓడలలో మూడవ భాగం మునిగిపోతే, చేపలలో మూడవ భాగం చస్తే, లోకమంతా బాధింపబడుతుంది. నేడు, మనం మొదటి శతాబ్దం వారివలె, ఎక్కువగా సముద్రము మీద ఆధారపడం, అయినా సరే, ఓడలలో మూడవ భాగం నాశనమైతే,[28] సముద్ర జీవులలో మూడవ భాగం చనిపోతే[29] అది మహా విపత్తే అయ్యుంటుంది.

తరువాత, పాత్రలు కుమ్మరింపబడడం మనం చూచినప్పుడు, "పరిశుద్ధుల రక్తమును ప్రవక్తల రక్తమును వారు కార్చినందుకు తీర్పుతీర్చి వారికి రక్తము త్రాగనిచ్చితివి; దీనికి వారు పాత్రులే" అని ఒక దూత ప్రకటిస్తాడు (16:6ఎ). "మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును" (గలతీయులకు 6:7బి).

**మూడవ బూర:**

**మంచి నీటి మహా విపత్తు (10, 11 వచనాలు)**

రెండవ బూర సముద్ర జలాలను బాధించింది, మూడవ బూర భూ జలాలను బాధించింది:

> మూడవ దూత బూర ఊదినప్పుడు దివిటీవలె మండుచున్న యొక పెద్ద నక్షత్రము ఆకాశమునుండి రాలి[30] నదుల మూడవ భాగముమీదను నీటిబుగ్గలమీదను పడెను. ఆ నక్షత్రమునకు మాచిపత్రియని పేరు. అందువలన నీళ్లలో మూడవ భాగము మాచిపత్రియాయెను; నీళ్లు చేదైపోయినందున వాటివలన మనుష్యులలో అనేకులు చచ్చిరి[31] (10, 11 వచనాలు). (పేజీ 27 చూడు.)

మరోసారి, "పెద్ద నక్షత్రము" అనేదాని భావంతో వ్యాఖ్యానకర్తలు "కొద్దో గొప్పో" పోరాడారు: బబులోను రాజు పతనాన్ని సూచించడానికి ఈలాటి పెద్ద ప్రయోగం చేయబడిందని కొందరు సూచించారు (యెషయా 14:4, 12[32]). ప్రకటనలో ఆత్మ సంబంధమైన బబులోను రాజు[33] డొమిషియన్ – గొప్ప నక్షత్రమంటే చక్రవర్తియై ఉండాలని యితరులు ప్రతిపాదించారు. ఇటీవల చరిత్రలోని[34] ఒక పాత్రను ఆ నక్షత్రంగా యింకా కొందరు అభిప్రాయపడ్డారు. ఈ నక్షత్రమే తరువాత అధ్యాయంలో ప్రస్తావించ బడిన నక్షత్రమని, గనుక అపవాదియని[35] ఒకడు నిర్బంధంగా చెప్పాడు. ఏదియెలాగున్నా, మరల, ఈ నక్షత్రం ప్రాథమికంగా వేదికపైన ఆస్తి, మంచి నీటి మూలాలను ఈ నక్షత్రం ఎలా బాధించిందనేది యిక్కడ నొక్కి పలికేది. "ఆ నక్షత్రమునకు మాచిపత్రియని పేరు. అందువలన నీళ్లలో మూడవ భాగము మాచిపత్రియాయెను; నీళ్లు చేదైపోయినందున వాటివలన మనుష్యులు అనేకులు చచ్చిరి."[36]

"మాచిపత్రి" అనేది ఎంతటి కీడును ముందుగా తెలిపెడి పదమైయుంది! చెదలు రంధ్రాలు చేసి మురిగిపోయిన కొయ్య పోలికలను అది రేకెత్తిస్తుంది. వాస్తవానికి, "worm-wood" (మాచిపత్రి) అనేదానికి అటు worms (పురుగులు)గాని యిటు wood (కొయ్య)గాని కాదు. దానికి మారుగా, అది వర్ణించడానికి వీలుకాని మొక్క. కెంచుకిలోని షాకర్ గ్రామాన్ని నేను నా భార్య దర్శించినప్పుడు, ఆహారానికి రుచిని ప్రసాదించే మొక్కల తోటను చూచాం. అనేక రకాలైన మొక్కల మీద పేర్లు వ్రాయబడ్డాయి. ఆ పేర్లలో ఒకటి "wormwood" అని పెట్టబడింది.

*Artemisia absinthium* అని[37] పిలువబడే మొక్కల జాతికి "మాచిపత్రి" "worm-wood" అనేది సాధారణమైన పేరు. దాని రుచి చేదుగా ఉంటుంది. పాలస్తీనాలో అనేక రకాలు పెరుగుతాయి. అవిధేయత యొక్క చేదు ఫలాన్ని సూచించడానికి దైవప్రేరేపితులచే ఈ మొక్క ఉపయోగించబడింది (ద్వితీయోపదేశకాండము 29:17, 18; సామెతలు 5:4; యిర్మీయా 9:14, 15; 23:15; విలాపవాక్యములు 3:15, 19; ఆమోసు 5:7; 6:12).

"మాచిపత్రి" చెట్టు విషపూరితమైనదేమీ కాదు – కాని యోహాను దర్శనంలో, అది నీళ్లు త్రాగ లేకుండ చేయడం మాత్రమే గాక, అది మరణకరమైనది. SEB 11వ వచనాన్ని యిలా తర్జుమా చేస్తుంది, "ఆ నక్షత్రం పేరు చేదు. అది మూడవ వంతు నీటిని చేదుగా మార్చింది. అనేకులు ఆ నీటిని బట్టి చనిపోయారు; అది విషం."[38]

కలుషితం కాని నీళ్లు లేకుండ మనుష్యులు ఎక్కువ కాలం జీవించలేరు. లోకంలోనికి మూడవ వంతు మంచి నీటి సరఫరా నాశనం చేయబడడంవలన బాగా పాడైపోతుంది. దీని ప్రభావాన్ని అభినందించడానికి, వరదలును యింకా యితర విపత్తులు నీటిని

కలుషితం చేసిన పరిస్థితిని గూర్చి ఆలోచించు. ఆలాటిది సంభవించిననాడు, ప్రభుత్వపు వారును, ప్రయివేటు రంగాలవారును – బాధితులకు మంచి నీటిని సరఫరా చేస్తారు. ఆలాగు చేయకపోతే, ఆ ప్రాంతంలో వ్యాధులు ప్రబలి మనుష్యులు చనిపోతుంటారు. ఇప్పుడు, లోకంలో ఆలాటి విపత్కరమైన ప్రాంతాలు మూడవ భాగంతో నింపబడినవనుకో! ఆలాటి అవకాశాన్ని ఆలోచిస్తేనే ఈ ఊహ తడబడుతూ ఉంటుంది.

మన నదులు, కాలువలు, మిగిలిన భూ జలాలను కాలుష్యం కాకుండ నిలిపివేయడం, ఆలాటి కాలుష్యాన్ని ఖండించాలనే శోధన కలుగుతుంది – ఆలాటి ప్రతిపాదన కూడ చేయవచ్చు[39] – కాని యిక్కడ పాఠం నీటి కాలుష్యాన్ని అలక్ష్యం చేసేకంటే ఎంతో ఎక్కువ దూరం పోతుంది. అది తాకే ప్రతి దానిని పాపము అపవిత్రం చేస్తుందని యిందు గుప్తం చేయబడింది.

**నాల్గవ బూర:**

**ఖగోళపు విపత్తు (12 వ.)**

ప్రాచీనులచే నాల్గవ రకంగా తలంచబడే ఖగోళ సమూహాన్ని నాల్గవ బూర బాధిస్తుంది:

> నాలుగవ దూత బూర ఊదినప్పుడు సూర్య చంద్ర నక్షత్రములలో మూడవ భాగము చీకటి కమ్మునట్లును, పగటిలో మూడవ భాగమున సూర్యుడు ప్రకాశింపకుండునట్లును, రాత్రిలో మూడవ భాగమున చంద్ర నక్షత్రములు ప్రకాశింపకుండునట్లును వాటిలో మూడవ భాగము కొట్టబడెను (12 వ.). (పేజీ 28 చూడు.)

కొంతవరకు ఈ బూర తొమ్మిదవ తెగులును ప్రతిధ్వనిస్తుంది: "మోషే ఆకాశమువైపు తన చెయ్యి యెత్తినప్పుడు ఐగుప్తు దేశమంతయు మూడు దినములు గాఢాంధకారమాయెను" (నిర్గమకాండము 10:22).

ఈ దృశ్యాలను అక్షరార్థంగా తీసికొన ప్రయత్నించేవారు ఖగోళ విపత్తు విషయంలో నాల్గవ బూరతో సమస్యను ఎదుర్కొంటారు:[40] సూర్య చంద్ర నక్షత్రములలో మూడవ భాగము అక్షరార్థంగానే బాధింపబడితే, వాటి వెలుగు ప్రకాశము మూడవ వంతుకు తగ్గింపబడుతుంది. అయితే మనకు పన్నెండు గంటలు వెలుగు (తగ్గింపబడిన వెలుగు, కాని వెలుగే) దాని వెంట పన్నెండు గంటల చీకటి (ఎక్కువ నలుపుగా ఉన్న చీకటి, కాని సంపూర్ణమైన చీకటి కాదు) ఉంటాయి. దీనికి బదులు, యోహాను దర్శనంలో, ఖగోళ సమూహాన్ని కొట్టడంలో, రాత్రిలోను పగటిలోను కాలం యొక్క పెద్ద ముక్కలు అసలు వెలుగే లేకుండా ఉంటాయి.

అలా అసంబద్ధంగా కన్పించేవి యోహానును బాధించవు, అవి మనకు కూడ అంత అక్కర కలిగించకూడదు.[41] "వివరాల పొందిక నిమిత్తం లేకుండ కావలసిన ఫలితాన్ని ఉత్పత్తి చేయడంలో సింబాలిజాన్ని పోగు చేయడంచేత" అపొస్తలుడు తృప్తి చెందాడు.[42] Leon Morris దీనిపై యిలా కామెంట్ చేశాడు: "... ఉగ్రమైన ఉద్రేకపూరితమైన పద్య రూపమైన అంతరార్థాన్ని, శ్రమపడి సంపాదించిన విజ్ఞాన శాస్త్ర గద్యపు ముక్కగా అతడు

కూర్చుకుని చదివి గ్రహించినయెడల అది మహా గొప్ప తప్పవుతుంది. అతడు ఒక స్పష్టమైన పటాన్ని చిత్రిస్తున్నాడు, వివరాలు సత్వరం పొందుపరచబడక పోయిన ఫరవాలేదు … .”[43]

పాయింటేమంటే, *విశ్వమంతా బాధించబడుతుంది.* సూర్యుడు భూమిమీద ప్రాణానికి, శక్తికి ప్రాథమిక మూలమైయుంది. ఈ భూమిమీద మనకు తెలిసిన దానిని బట్టి, సూర్యుని యొక్క తీవ్రతలో హెచ్చుగాని, తక్కువగాని భూమిమీదనున్న ప్రాణ కోటిమీద తన ప్రభావాన్ని వెంటనే కనుపరచుతుంది. పాపము యొక్క తీవ్రతను చూపడానికిని, – పాపులందరిని మారుమనస్సు పొంద పిలుచుటకు దేవుడు ఈ సింబాలిజం ఉపయోగిస్తాడు!

## ప్రకృతి విపత్తు ద్వారా - సకల జనులను దేవుడు హెచ్చరిస్తాడు

మొదటి నాలుగు బూరలలో లోతైన భావాలను కనుగొనడానికి వ్యాఖ్యానకర్తలు ధైర్యమైన ప్రయత్నాలు చేశారు. వారి తీర్మానాలలో కొన్ని న్యాయమైనవి కావచ్చు[44] – కాని మొదటి నాలుగు బూరలు భూమికి, సముద్రానికి, భూజలాలకు, వాతావరణానికి సంబంధించిన ప్రకృతి విపత్తులుగా మనం క్షేమంగా ఆలోచింపవచ్చు. ఆలాటి విపత్తులు, అటవీ కాల్పులు, ఇసుక తుఫానులు, తీవ్రమైన గాలి వానలు, వరదలు, వర్షపు లేమి, మంచు, మంచు తుఫానులు, తుఫానులు, భూకంపాలు, అగ్ని పర్వతాల ప్రేలుళ్లవంటివిగా భావించవచ్చు.

మనం నొక్కి పలుకుతున్న ఆలోచన ప్రక్కనే మనము ఈ విపత్తులను ఆలోచించే టప్పుడు, బూర యొక్క ప్రాథమిక ఉద్దేశం – మనుష్యులను హెచ్చరించడం – ఆరంభింపు తీర్మానానికి మనం వచ్చి చేరుకుంటాం: మనుష్యులను మారుమనస్సుకు నడిపించడానికి దేవుడు ప్రకృతి వైపరీత్యాలను వాడుకుంటాడు.

గత శీతాకాలంలో ఒక శనివారం రాత్రి శీతోష్ణస్థితి నీరు గడ్డకట్టుకుపోయే స్థితికంటే తక్కువగా పడిపోయింది. ఆదివారం ఉదయం జనులు ఆరాధనకు కూడి వస్తుండగా, వాతావరణం పెద్ద చర్చనీయాంశంగా నిలిచింది – మా చేతులు కాచుకుంటూ, ముక్కులు ఎగరేసుకుంటూ, టన్నుల తరబడి ఆకులు రాలాయని ఫిర్యాదు చేసికొన్నాం. మాలో ఎక్కువ మంది వాతావరణాన్ని గురించే మాట్లాడుకున్నాం. వాతావరణాన్ని గూర్చి ఫిర్యాదు చేసుకున్నాం. దీన్ని కొందరు జ్యోష్యం చెప్పజూచారు. మాలో ఎక్కువ మంది తప్పి పోయిందెక్కడ, అంటే, వాతావరణంనుండి *నేర్చుకొనకపోవడం.*

వాతావరణం తీవ్ర రూపం దాల్చిందంటే, దేవుడు మనకు ఏదో బోధించ ప్రయత్నిస్తున్నాడని మన లేఖన భాగం ప్రకటిస్తుంది.[45] ఉదాహరణకు, పాపపు సుదీర్ఘ ఫలితాలను మనం గ్రహించాలనేదే ఆయన కోర్కెయై ఉంది. ఆదాము పాపము చేసినప్పుడు, “నీ నిమిత్తము నేల శపింపబడియున్నది” అని దేవుడతనికి తెలిపాడు (ఆదికాండము 3:17బి). ఆ శాపము యొక్క ఫలితము మిగిలియుంది. ఈ పతనంలోని ప్రకృతి యొక్క భాగాలు, మన క్రిందనున్న భూమి, మనపైనున్న ఆకాశము, మన

చుట్టునున్నవన్నీ పాపంచేత కళంకం చేయబడ్డాయి. హెయిలీ యిలా రాశాడు, "మానవ ఉపయోగానికిని దేవుడు మంచి భూమిని కలిగించాడు. దానినుండి వాని జీవితం పోషింపబడుతుంది. అయితే నరుడు భూమిని దుర్వినియోగం చేశాడు, మరియు అది యిప్పుడు పాపంచే బాధింపబడుతుంది; అది పాక్షికంగా పనికిరానిదిగాను తన శత్రువు గాను మారిపోయింది."[46] ప్రకృతి ఎల్లవేళల ప్రాణాన్ని కాపాడేది కాదు, కొన్నిసార్లు అది ప్రాణాన్ని నాశనం చేసేదైయుందని నీవే సాక్ష్యమియ్యగలవు. అది తాకే ప్రతి దానిని పాపము ప్రతికూలంగా బాధిస్తుంది.

దీనికితోడు, ఈ లోకము మన యిల్లు కాదు అని దేవుడు మనకు జ్ఞాపకం చేస్తాడు. సూర్యుడు ప్రకాశించునప్పుడు, ఆకాశం నీలి రంగులో ఉంటుంది, ఉపశమనం కలిగించే గాలులు వీస్తాయి, పక్షులు కోలాహలం చేస్తాయి (పాడతాయి), ఈ గ్రహం మీద నిరంతరం ఉండాలనే కోర్కె మనకు కలుగవచ్చు. తరువాత ఆకాశం చీకట్లు కమ్మింది, రక్కసి వాయువులు సుడులు తిరుగుతున్నాయి, గాలి ఎగురుతున్న కాలుష్యంతోను, చెత్తతోను నింపబడింది – తిరిగి మనము "భూమిమీద యాత్రికులును పరదేశులమునై" ఉన్నామని (హెబ్రీయులకు 11:13) మనకు జ్ఞాపకం వస్తుంది. "ఈ లోకం నా సొంతం కాదు (నేను దానిలో గుండా వెళ్లుతున్నాను)."[47] అనే పాటలు అప్పుడు ఎక్కువ గ్రహింపుతో పాడతాం. "ప్రభువుతో కూడ ఉండాలనే" అప్పుడు మన హృదయాలు కోరతాయి (2 కొరింథీయులకు 5:8).

అన్నిటికి పైగా, ఆయనే మనకు ఆశ్రయ దుర్గమైయున్నట్టు మనం నేర్చుకోవాలని దేవుడు కోరతాడు. జీవితం తమ వశములోనున్నట్టు ప్రజలు కొన్నిసార్లు ఆలోచిస్తారు: కాని విపత్తు బాధించినప్పుడు, తమ వశములో లేదని సత్యం గ్రహింపౌతుంది. మన పాఠ్య భాగము ఒకవైపు, నేటి హెడ్‌లైన్స్ మరోవైపు – భూమిమీదను, సముద్రములోను, ఆకాశంలోను క్షేమంలేదని; విశ్వమంతటిలో ఆపదలు ఎక్కడైనా రావచ్చునని ప్రకటిస్తున్నాయి. అందువలన, "మనకు ఆశ్రయమును దుర్గమునైయున్న" ఆపత్కాలములో నమ్మదగిన సహాయకుడైయున్న దేవుని యొద్దకు మనం పరుగిడనవసరమైయుంది (కీర్తనలు 46:1).

లోకవ్యాప్తంగా జరుగుతున్న ప్రకృతి విపత్తులను వార్తాపత్రికల హెడ్‌లైన్స్ ప్రకటిస్తాయి. న్యూస్ మేగజైన్స్ వివరాలనిస్తాయి; మహా విపత్తులను, వాటి తరువాత పరిస్థితులను మనం టి.వీల్లో చూస్తాం. ఏదియెలాగున్నా, మన దృష్టిని ఆకర్షించడానికి దేవుడు వీటిని రానిస్తున్నాడన్న సమాచారాన్ని వీటిలో ఏదియు యివ్వదు.

నన్ను అపార్థం చేసికోవద్దు. "దేవుని అనుగ్రహము మారుమనస్సు పొందుటకు మనలను ప్రేరేపిస్తుందని" రోమా 2:4 ప్రకటిస్తుంది. దేవుడు తన ప్రేమను వెయ్యి యితరమైన మార్గాల్లో కనుపరచుకున్నాడు, అది తన కుమారుని పంపడంలో శిఖరాగ్రం చేరుకుంది (యోహాను 3:16) – వ్యక్తపరచిన తన ప్రేమకు సద్భావనతో స్పందించాలని ఆయన కోరుకుంటాడు. ఆయన కనుపరచే ఈ అక్కరను ప్రజలు అలక్ష్యం చేసినప్పుడు, దేవుడు వదలిపెట్టడు. తక్కినదంతా పని చేయనప్పుడు, ఆత్మ సంబంధమైన వారి మైకమునుండి వారిని మేల్కొల్పడానికి ఆయన సంకటములను పంపుతాడు.

తల్లిదండ్రులుగా మనలో ఎక్కువమందిమి ఏమి చేస్తామో దేవుడు దానిని చేయ ప్రయత్నిస్తాడు: మన పిల్లలను మంచి దారిలోనికి తీసికొని వచ్చుటకు లభ్యమయ్యే ఎన్ని మార్గాలను ఉపయోగిస్తామో దేవుడు అలాగే చేయ ప్రయత్నిస్తాడు. మనం మన పిల్లలకు ప్రేమను కనుపరచుతాం. వారిని అది సరియైన మార్గంలో పెడుతుందని నిరీక్షిస్తాం. కొన్నిసార్లు అది పని చేయదు. దేవుడు తన వాక్యంలో హెచ్చరించినట్టే, మనం తప్పు చేసినందుకు వచ్చే పర్యవసానాల విషయం మన పిల్లలను హెచ్చరిస్తాం. అప్పుడప్పుడు అది కూడ సరిపోదు. అప్పుడు మన పిల్లలను క్రమశిక్షణలో పెట్టవలసి వస్తుంది, అలా చేసేది వారిని మనం ద్వేషించినందుకు కాదు. కాని మనం వారిని ప్రేమించి బాధ్యతగల పౌరులుగాను నమ్మకమైన క్రైస్తవులుగాను వారు ఎదగాలని కోరియే అలా చేస్తాం. అలాగే, "ప్రభువు తాను ప్రేమించువానిని శిక్షించి తాను స్వీకరించు ప్రతి కుమారుని దండించును" (హెబ్రీయులకు 12:6ఎ). Michael Wilcock కామెంటును నేను యిష్టపడతాను: "మనుష్యులను వారి ఇంద్రియ జ్ఞానానికి తెచ్చుటకు గాను ఒకప్పుడు తాను మంచిదని ఎన్నుకున్న భూమిని పాడుచేయవలసి వచ్చినా, తన శక్తిలో ఉన్న సమస్తాన్ని దేవుడు చేయలేదని ఎన్నడూ ఆయనను గూర్చి చెప్పకూడదు."[48]

విపత్తు యొక్క ప్రభావం దేవుని కోరికపై ఉంటుందా? కొన్నిసార్లు. నేను బాలుడనై ఉన్నప్పుడు, Lone Wolf, Oklahoma మీదకి పెనుతుఫాను దూసుకొంటూ వచ్చింది. నేను ఉన్న స్కూలు బిల్డింగ్ ఊరు చివరిలో ఉంది. పిల్లలను భద్రంగా ఉంచే సమయం కూడ లేకుండా అది విరుచుకుపడింది. ఉపాధ్యాయులు పిల్లలను వారి మేజాల క్రింద దాచారు. చివరి దశలో అది పట్టణాన్ని చుట్టుముట్టింది. తరువాత, ఒక చిన్న పిల్ల మా అమ్మ (ఉపాధ్యాయినిలలో ఒకరు)తో యిలా చెప్పింది, "నేను ఎప్పుడైనా ప్రార్థించితే యిదే మొదటి సారి" ఆ దినాన అనేక నూతన స్వరాలు దేవుని చెవిలోనికి వెళ్లియుంటాయని నా అనుమానం.

నలభై అయిదు సంవత్సరాల సువార్త ప్రకటించే నా అనుభవంలో, అంతా మంచిగా ఉన్నప్పుడు దేవుని అరుదుగా తలంచేవారిలో అనేకులు, విపత్తు ఈడ్చి కొట్టినప్పుడు, దేవుని జ్ఞాపకం చేసుకున్నారు. Midwest City, Oklahomaలో నా పరిచర్య కాలమందు, మా చర్చి బిల్డింగ్ కాలిపోయినప్పుడు అభిలాషయు, ఉల్లాసమును శిఖరాగ్రానికి చేరుకున్నాయి. మనుష్యుల్లోని ఈలాటి లక్షణం మెచ్చుకోదగిందేమీ కాదు, కాని అది నిజం – అది ప్రభువుచే గుర్తించబడుతుంది.

బూరల యొక్క తక్షణ సందేశం దేవుడు రోమును మేల్కొల్పడానికిని, దుష్ట సామ్రాజ్యంలోని మనుష్యులను మారుమనస్సు పొందేలా చేయడానికిని ఉద్దేశించాడు. అయితే ప్రతి తరములోని పాపులకు సంఘం వెలుపలనేమి, లోపలనేమి ఉన్న ప్రతి ఒక్కరికి అది వర్తిస్తుంది.

Billy Sunday అనే వ్యక్తి బాగుగా ఎరుగబడిన రివైవల్ ప్రీచర్. ఒక క్రొత్త పట్టణానికి వెళ్లే ఏర్పాటుకు ముందు, ఆత్మ సంబంధమైన సహాయం ఎవరికి కావాలో ఆ జాబితా కొరకు ఆ పట్టణంలోని పౌర నాయకుని అడుగుతాడు. ఆలాటి జాబితా కొరకు న్యూయార్క్ పట్టణపు మేయర్‌ను అడిగినప్పుడు, ఆ మేయర్ న్యూయార్క్ పట్టణపు ఫోన్ డైరెక్టరీని

అతనికి పంపాడు. ప్రభువు వద్దనుండి మేల్కొలుపు అవసరమైన జనుల జాబితాను తయారు చేయవలసి వస్తే, దానిమీద మన పేర్లన్నియు ఉండియుండవచ్చు.

నీకును, నాకును బూరల్లోనుండి పాఠముంది. బాధలు నన్ను నా మోకాళ్లమీదికి నడిపించినప్పుడు, దేవుడు కోరుకున్న స్థలంలో నేనున్నాను: "దేవా పాపినైన నన్ను కరుణించుము" అని ఆయనకు కేక వేసే పరిపూర్ణమైన స్థితిలో నేనున్నాను (లూకా 18:13బి; KJV).

## ముగింపు (8:13)

మొదటి నాలుగు బూరలు మోగింపబడగా యోహాను చూచిన మీదట "ఆకాశ మధ్యమున ఒక పక్షిరాజు[49] ఎగురుచు – బూరలు ఊదబోవుచున్న ముగ్గురు దూతల బూరల శబ్దములనుబట్టి భూనివాసులకు[50] అయ్యో, అయ్యో, అయ్యో[51] అని గొప్ప స్వరముతో చెప్పుట" విన్నాడు (13బి వ.). "అయ్యో" అని మూడుసార్లు అనడం మూడు బూరలను సూచిస్తుంది (9:12; 11:14 చూడు). మొదటి నాలుగు బూరలు ఎంత విపత్కరమైనవో వాటిని మించిన కీడు యింకను రానైయుంది!

ఏడు బూరలకు సంబంధించిన మన స్టడీ తరువాత పాఠంలో కొనసాగుతుంది; కాని ప్రస్తుతానికి, వ్యక్తిగతమైన వర్తింపు చేసికోమని నేను ప్రోత్సహిస్తున్నాను. ఒక బూర ధ్వనితో ఇటీవల నిన్ను మేల్కొల్పవలెనని ప్రభువు ప్రయత్నించారా? ఒకవేళ ఆయన అలా జరిగించిన పక్షంలో, నీ చెవులలో వేళ్లు పెట్టుకొని ఆయన పిలుపు విషయంలో కన్నులకు గంత కట్టుకోవద్దని నా ప్రార్థన.[52] నీవు మారుమనస్సు పొంది బాప్తిస్మము పొందవలసియుంటే (అపొస్తలుల కార్యములు 2:38), నేడే ఆ పని జరిగించు. నీవు మారుమనస్సు పొంది, ప్రార్థించవలసియుంటే (అపొస్తలుల కార్యములు 8:22), ఇదే దానికి సమయం. సార్దీస్ సంఘానికిచ్చిన ఆయన హెచ్చరికను గుర్తు చేసికో:

> నీ క్రియలు నా దేవుని యెదుట సంపూర్ణమైనవిగా నాకు కనబడలేదు గనుక జాగరూకుడవై, చావనైయున్న మిగిలినవాటిని బలపరచుము … నీవు జాగరూకుడవై యుండనియెడల నేను దొంగవలె వచ్చెదను; ఏ గడియను నీ మీదికి వచ్చెదనో నీకు తెలియదు (3:2, 3; రోమా 13:11; ఎఫెసీయులకు 5:14; 1 థెస్సలొనీకయులకు 5:6 చూడు).

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

బూరలను సంగ్రహం చేసే "బూరలు హెచ్చరించుటకు!" అనే చార్టు కన్పిస్తుంది. మొదటి విభాగము మొదటి ఆరు బూరలను సంగ్రహం చేస్తుంది. రెండవ విభాగం మొదటి ఆరు బూరల సాధారణమైన వర్తింపునిస్తుంది. మూడవ విభాగం బూరలు రోముకు ఎలా ప్రత్యేకమైన హెచ్చరికయై ఉంటుందో చూపుతుంది. నాల్గవ విభాగం ప్రతి చోట ఉండే జనులకు బూరలను వర్తింపజేస్తుంది. బూరలను నీవు చదివే

## బూరలు హెచ్చరించుటకు!

| మొదటి ఆరు బూరలు | పాపపు ఫలితము | రోముకు హెచ్చరిక | పాపులందరికి హెచ్చరిక |
|---|---|---|---|
| ఒకటినుండి నాలుగువరకు.<br>భూమి, సముద్రము,<br>భూజలములు, మరియు<br>విశ్వంమీద కలుగు ఆపదలు | విశ్వంమీద పాపపు ఫలితం<br>(విశ్వం యావత్తు<br>క్రమం తప్పడం) | ప్రకృతి సంబంధమైన విపత్తులు | ఈ లోకము<br>మన యిల్లు కాదు! |
| అయిదవది.<br>మిడతలు బోధిస్తాయి –<br>దాని చంపకు | వ్యక్తిమీద పాపఫలిత ప్రభావం<br>(ఆత్మ సంబంధంగాను,<br>దైవికంగాను క్షీణ దశ) | అంతర్గతంగా హీన<br>దశకు వచ్చుట | పాపి యొక్క<br>మార్గము కఠినమైనది! |
| ఆరవది.<br>నాశనము చేయు<br>దూతలు/సైన్యము | ఇతరులపై పాపఫలితము<br>(యుద్ధం యొక్క క్రూర<br>చర్యలవలన<br>ఉదహరింపబడినట్టు) | వెలుపలనుండి<br>వచ్చు దండయాత్ర | పాపపు ప్రభావము<br>బహు ఘోరమైనవి,<br>దూరంగా తీసికొని<br>వెళ్లతాయి! |

**ఏడవ (చివరి) బూర చాల ఆలస్యమౌతుంది! ఇప్పుడు మారుమనస్సు పొందు!**

సమయంలో, ఈ చార్టును పెద్ద కాపీ తీసి నీ క్లాసు ముందు నీవు పెట్టుకోవచ్చు. ఈ చార్టును మాటి మాటికి రివ్యూ చేయడంలో మేలు ఉండవచ్చు.

బూరల మీద మొదటి పాఠానికి "ప్రకృతి ఫెయిలైనప్పుడు" అనే పేరు ఉపయోగించవచ్చు. ("ప్రకృతి లేచి మనలను కరచినప్పుడు" అనే పేరు కూడ వాడుకోవచ్చు.) మరొక పేరు "దేవుని బూరలు" ఏడు బూరల పాఠంలో కూడ దీన్ని ఉపయోగించవచ్చు. "భూమిమీద అగ్ని" (Harold Hazelip) "మారుమనస్సు పొందని మానవ విపత్తు" (Edward McDowell).

సూచనలు

[1]"ఊదడానికి సిద్ధపడ్డారంటే," దూత బూరను తన పెదవులకు ఆనించుకొని ఎత్తి పట్టాడని అర్థం కావచ్చు. ఇది కేవలం డ్రామా సస్పెన్స్‌కు కలిపే ఒక వివరమై ఉంటుంది. [2]రెండు మెయిన్ రెఫరెన్సులు Enoch 20:7, Tobit 12:15 ప్రధాన దూతలకు పేర్లు. ఏడుగురిలో, మిఖాయేలు, గబ్రియేలు అనే యిద్దరి పేర్లు మాత్రమే లేఖనాలు ప్రస్తావిస్తాయి (దానియేలు 8:16; 9:21; 10:13, 21; 12:1; లూకా 1:26; యూదా 9; ప్రకటన 12:7). Enoch, Tobit అనేవి దైవప్రేరేపితం కాని రచనలు, ప్రభువునుండి వచ్చినవి కావు. [3]దూతలలో ప్రతి ఒక్కడు ప్రత్యేకంగా చూపబడ్డాడు. అలా చూపడానికి ఇంగ్లీషులో డెఫినిట్ ఆర్టికల్స్ ఉన్నాయి. (ఉదాహరణకు 2:1; 16:3; 8:5లను చూడు). [4]దేవుని "ఎదుట" అనేదాన్ని గూర్చి 1:4; 4:5, 10; 5:8; 7:9, 11, 15; 11:4, 16; 14:3; 15:4లను చూడు. [5]ప్రత్యేకమైన సంఘటనయే గాని లేక ఒక ప్రాముఖ్యమైన వ్యక్తియే గాని ప్రకటింపబడడంలోని ఆడంబరంతో అనేకులు బూరలను జత చేస్తారు. క్రైస్తవ ఆరాధనలో ధూపం వేయడం ఎలా న్యాయం కాదో అలాగే క్రైస్తవ ఆరాధనలో బూరలు ఊదడం సమర్థించబడదు. [6]ప్రకటన 8నుండి 11వరకు దేవుని ప్రజలకు భౌతికమైన అపాయమును గూర్చి హెచ్చరించడం కాదు కాని ఆత్మ సంబంధమైన అపాయం మీద నొక్కి పలకడమైయింది. [7]బూరలు హెచ్చరించుటకు అనే పూర్వ గాథగా 3:10ని నీవు రివ్యూ చేయవచ్చు, "లోకమంతటి మీదికి రాబోవు" "శోధన కాలమును" గూర్చి అది మాట్లాడుతుంది. "ఈ పరీక్ష [శోధన] యొక్క ఉద్దేశం భూనివాసులను [అవిశ్వాసులను] పరీక్షించడం." [8]"క్రీస్తు విరోధి మరియు ప్రకటన" అనే పాఠాన్ని చూడు. [9]Homer Hailey, *Revelation: An Introduction and Commentary* (Grand Rapids, Mich.: Baker Book House, 1979), 219. ముద్రలు విప్పబడుచుండగా, పాండుర వర్ణ (KJV) గుఱ్ఱము మీద కూర్చుండినవాడు "భూమి యొక్క నాల్గవ భాగముపై" మరణాన్ని విధించడానికి అనుమతింపబడ్డాడు (6:8). మూడవ వంతు, నాల్గవ వంతు కంటె అధికం. [10]George Eldon Ladd, *A Commentary on the Revelation of John* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1972), 124.

[11]G. B. Caird, *A Commentary on the Revelation of St. John the Divine* (London: Adam & Charles Black, 1966), 112. [12]ఈ సమయంలో, నీవు చార్టును పరిచయం చేయగోరవచ్చు. "బూరలు హెచ్చరించుటకు!" అనే చార్టును, ఈ పాఠం తరువాత ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సును చూడు. [13]See Ray Summers, *Worthy Is the Lamb* (Nashville: Broadman Press, 1951), 155. [14]వీటితోపాటు, అయిదవ బూర మిడతల తెగులును జ్ఞాపకం చేస్తుంది (నిర్గమకాండము 10:1–20). కేవలం ఆ పది తెగుళ్లను ప్రకటన నకిలీ తీయదు. కేవలం కొన్ని మాత్రమే ఉపయోగించబడ్డాయి. ఉపయోగింపబడినవి వేరైన విధానంలో ఉపయోగింపబడ్డాయి. కొన్ని నిర్ణయములు తెగుళ్లనుండి తీసుకొన్నా, ప్రకటన గ్రంథంలోని సింబాలిజం ప్రత్యేకమైనదని "కొంత మలుపు" మనకు తెలుపుతుంది. [15]Eugene H. Peterson, *Reversed Thunder* (San Francisco: HarperCollins Publishers, 1988), 98. [16]ఫరో మారుమనస్సు పొందలేదనుకో. యోహాను దినాల్లో అనేక మంది పాపులు మారుమనస్సు పొందలేదు – నేటి అనేక మంది పాపులు మారుమనస్సు పొందరు – ఈ విషయం నొక్కి చెప్పబడుతుంది. [17]అగ్ని, వడగండ్లు దేవుని తీర్పుకు గురుతుగా పాత నిబంధన అంతటిలో కన్పిస్తుంది (ఉదాహరణకు, యోబు 38:22, 23; యెషయా 28:2, 17; 30:30, 31 చూడు). [18]వడగండ్లనుండి ఇశ్రాయేలీయులు మినహాయింపబడ్డారు (నిర్గమకాండము 9:26), నమ్మకమైన క్రైస్తవులు బూరల ప్రభావమునుండి మినహాయింపబడినట్టే. [19]"చెట్లు" అని సూచించే గ్రీకు పదం

తరచుగా ఫల వృక్షాలనే సూచిస్తుంది (మత్తయి 7:17 మరియు యూదా 12 చూడు). [20]“పచ్చగడ్డియంతయు కాలిపోయెను” అని 8:7లోని వాస్తవాన్ని గూర్చి కొందరు అక్కర చూపారు. కాని 9:4ఎలో “భూమిపైనున్న గడ్డికైనను ఏ మొక్కలకైనను మరి ఏ వృక్షమునకైనను హాని కలుగజేయకూడదని” మిడతలకు ఆజ్ఞ యియ్యబడింది. పొందిక కలిగియుండడం అలంకారం యొక్క ప్రధానమైన ఉద్దేశం కాదు. పొందికలేనిదేమీ లేదనుకో. “పచ్చ గడ్డియంతయు” భూమిమీదనున్న మూడవ భాగం – *బాధింపబడింది* – “కాలిపోయెనని” మనం గ్రహించవలసి యుండవచ్చు.

[21]Rubel Shelly, *The Lamb and His Enemies: Understanding the Book of Revelation* (Nashville: 20th Century Christian Foundation, 1983), 59. [22]ఈ రిఫరెన్స్ మధ్యధరా సముద్రానికి కావచ్చు. [23]క్రీ.శ. 79లో తటాలున ప్రేలి పైకి వచ్చింది – సంభవించింది. ప్రకటన 95–97 ప్రాంతంలో వ్రాయబడియుంటే, ఇది సంభవించి ఎక్కువ కాలమైయుండదు. దీని వర్ణనకు, Summers, 156 చూడు. [24]సజీవమైన అగ్ని పర్వతాన్ని యోహాను చూచియుండే అవకాశమున్నది Thea. పర్వతాలు ప్రేలి, “సముద్రంలో పడవేయబడే” వర్ణనకు, Burton Coffman, *Commentary on Revelation* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1979), 187. [25]William Barclay, *The Revelation of John,* vol. 2, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1976), 43. [26]నటకులచే వేదిక సెట్టింగుగా ఉపయోగింపబడే దేనికైన “a prop” అని పిలుస్తారు  (short for “property”). [27]మూడవ పాత్ర పోయబడినప్పుడు, సముద్రం రక్తంగా మారడాన్ని చూస్తాం. అయితే అక్కడ పర్వతం యొక్క ప్రస్తావన ఉండదు (16:3). కీలకమైన వివరం పర్వతం కాదు, కాని సముద్ర జలము రక్తంగా మారడం. [28]జనవరి 1, 1981, 25,000 సముద్రానికి వెళ్లే పడవలు రిజిష్టర్ చేయబడ్డాయి. 8000 పైగా ఓడలు నాశనమయ్యాయని ఊహించు! [29]భూతలాన్ని నాల్గింట మూడు వంతులు సముద్రాలు ఆక్రమించాయి. ఆ వైశాల్యంలో మూడవ భాగం యొక్క మొత్తానికి సమానంగా ఉంటుంది. అంత వైశాల్యం ప్రతికూలంగా బాధింపబడినట్టయితే, అది నిజంగా మహా విపత్తే అయ్యుంటుంది! [30]ఇక్కడను, 9:1లోను ఆకాశంనుండి నక్షత్రం పడిపోయేదాన్ని గూర్చి అనేకులు కలత చెందుతారు. 6:13లో ఆకాశ నక్షత్రాలన్నీ భూమిమీద పడిపోయాయి. ఈ సంగతులు జ్ఞాపకముంచుకో: (1) ఇది అలంకారమే గాని వాస్తవం కాదు. (నక్షత్రాలు భూమికంటె పెద్దవి గనుక అవి భూమిమీద పడవు.) (2) పొందిక అనేది ఈ గ్రంథంలో సంబంధితమైన ప్రాముఖ్యం మాత్రమే కలిగియుంటుంది. (3) గత భాగంలో “నక్షత్రాలు పడడం” అనేది ఈ భాగంలో నక్షత్రాలు పడడంతో సంబంధముండనవసరం లేదు.

[31]మూడవ భాగము వృక్షజాలము నాశనమైనప్పుడు, మూడవ భాగము ఓడలు నాశనమైనప్పుడు (ఒకటి, రెండు బూరలలో) మనుష్యులు చనిపోయి ఉండవచ్చు గాని, ప్రత్యేకించి మనుష్యులు మరణించినట్లు తొలిగా ప్రస్తావించబడింది యిక్కడే. ముందుగా గమనించినట్టే, మొదటి నాలుగు బూరలు జనులను నేరుగా కాక, పరోక్షంగానే బాధింపబడ్డారు. నరులలో “మూడవ వంతు” చనిపోయారని కాక “అనేక మంది చనిపోయారని” 11వ వచనం అంటుంది. జనులు చనిపోయారనే వాస్తవం ఆకస్మికమైనది. [32]యెషయా 14:12లో KJV “Lucifer” అని అన్నది. ఈ పదం అపవాదిని సూచించేది కాదు, బబులోను రాజును సూచిస్తుంది. "Lucifer" అనేది సాతానుకు బైబిలు పేరు కాదు. [33]17, 18 అధ్యాయాలలో రోమా పట్టణం బబులోనని పిలువబడింది (ప్రత్యేకించి 17:9, 18). [34]ఈ నక్షత్రాన్ని “క్రీస్తు విరోధి” అని ప్రిమిల్లియనిస్టులు అన్నారు. [35]“మాచిపత్రికి” సాతాను సేవకుడు అని C. S. Lewis పెరు పెట్టాడు. *Screwtape Letters* (New York: Macmillan Publishing Co., 1973). [36]మారా (“చేదు”) నీరు తీయగా చేయబడ్డాయి (నిర్గమకాండము 15:23–26): యిక్కడ తియ్యని నీరు చేదుగా మార్చబడ్డాయని అనేక మంది రచయితలు ప్రస్తావించారు. [37]“మాచిపత్రి” అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం – *apsinthon.* [38]*The Simple English™ Bible, International Edition* (Dallas: International Bible Foundation, 1980). [39]మొదటి బూర చర్చించబడినప్పుడు, విచక్షణ లేకుండ వృక్షాలు నశింపజేయబడ్డాయని నీవు ప్రస్తావించవచ్చు. రెండు, మూడు బూరలకు సంబంధించి, నీటి కాలుష్యం అని చెప్పవచ్చు, నాల్గవ బూర గాలి కాలుష్యం అని చెప్పవచ్చు. దీర్ఘకాలం క్రిందట, భూమి యొక్క గృహ నిర్వాహకత్వం మనుష్యులకు యివ్వబడింది (ఆదికాండము 1:28; 2:15), అయితే మన మా గృహనిర్వాహకత్వం విషయంలో నమ్మకంగా లేం. మన గృహనిర్వాహకత్వం విషయంలో ఒక రోజున లెక్క చెప్పవలసి వస్తుంది (1 కొరింథీయులకు 4:2 చూడు). భౌతిక సంబంధమైన గృహ నిర్వాహకత్వం ఆత్మ సంబంధమైన గృహ నిర్వాహకత్వమంత ప్రాముఖ్యత కలిగింది కానప్పటికి అది ప్రాముఖ్యమయ్యిందే. [40]అక్షరార్థంగా నిజంగాని అనేక సంగతులను మనం చూచాం: ఆకాశంనుండి రక్తం పడదు; పర్వతాలు సముద్రంలో విసరివేయబడవు; నక్షత్రాలు భూమిమీద పడవు. “పడిపోయిన నక్షత్రం,” “అక్షరార్థమైన నక్షత్రం కాదు.” (ఉల్కలు పడడం – నక్షత్రాలు పడడంగా తలంచబడుతుంది.)

[41]SEB మాదిరి తర్జుమాలు పొందిక లేమిని తొలిగించ ప్రయత్నించాయి. సాధారణంగా ఉన్న ప్రకాశంలో రోజు మూడవ వంతు వెలుగుగా ఉంది. రాత్రి మూడింట రెండు వంతులు చీకటిగా ఉన్నది – అయితే యిది అసలు భాషలో ఉన్న పదజాలం కాదు. [42]Henry B. Swete, *The Apocalypse of St. John* (Cambridge: MacMillan Co., 1908; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., n.d.), 113. [43]Leon Morris, *Revelation,* rev. ed., The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 120. [44]పాత నిబంధనకు సంబంధించిన సింబాలిజానికి సంబంధించినదాన్ని నేను నోట్సులోను, పుస్తకంలోను ప్రస్తావించాను. "వడగళ్ళు మరియు అగ్ని ఆకాశంనుండి పడుట అణుశక్తిని సూచిస్తుందన్న" విచిత్రమైన వ్యాఖ్యానాన్ని ప్రస్తావించుటకు నేను యిష్టపడుట లేదు. [45]ప్రకృతి వైపరీత్యాల ద్వారా దేవుడు మనకు ఏమి బోధిస్తుంటాడు అని నేను అభిప్రాయాల కొరకు Judsonia, Arkansas తరగతులలో అడిగాను. ఈ పాఠంలో యివ్వబడిన ఆలోచనలతో పాటు వారు ఈ సంగతులు చెప్పారు: (1) మనకున్న సొత్తంతా నిజంగా మనకు అవసరముండదు. (2) మనం ఒకరికొకరం అవసరం. (3) దేవుడు పక్షపాతి కాదు. [46]Hailey, 219. [47]Albert E. Brumley, arr., "This World Is Not My Home," *Songs of the Church,* ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1977). [48]Michael Wilcock, *I Saw Heaven Opened: The Message of Revelation,* The Bible Speaks Today Series (Downers Grove, Ill.: Intervarsity Press, 1975), 95. [49]కొన్ని తర్జుమాలలో "దూత" అని ఉంది కాని "పక్షిరాజు" అని ప్రతులు రుజువు పరుస్తున్నాయి. "మధ్య ఆకాశములో" ఎగురుట పక్షిరాజుకు గొప్ప రెక్కలు ఉన్నందునను అది మొదటి శతాబ్దములో సుపరిచితమైనది కూడ. అమెరికాకు అది దేశపు పక్షి కూడ. అమెరికా ఉపాధ్యాయులు ఆకాశములో ఎగురు రాబందును వివరిస్తారు. [50]"ఆంగ్లములోని మరియు గ్రీకులోని ఈ పదం ('woe') "అయ్యో" యిది నిర్జన, దుఃఖంతో కూడిన శబ్దానికి సమానమైన పదం. (Robert Mounce, *The Book of Revelation*, The New International Commentary on the New Testament Series [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977], 329).

[51]ప్రకటన గ్రంథంలో "భూమిమీద నివసించువారు" అనేది క్రైస్తవేతరులను సూచిస్తుంది – అంటే, అవిశ్వాసులు, భూ సంబంధమైనవాటిమీద మనస్సు పెట్టుకొనువారు (కొలస్సయులకు 3:2; KJV ). [52]The phrases "trumpet blast" and "putting your fingers in your ears" అనేవి అలంకారాలు మాత్రమే ఉపయోగింపబడ్డాయి.

---


## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. ఉదయాన మొరటుగా నీవు మేల్కొల్పబడితే నీవు ఎలా ఫీలౌతావు? ఆత్మ సంబంధమైన నిద్ర మత్తునుండి ప్రభువుచే లేపబడడాన్ని జనులు ఎంజాయ్ చేస్తారా?
2. బైబిల్లో బూరలు ఎలా ఉపయోగింపబడ్డాయో కొన్ని మార్గాలేవి?
3. యెరికో విజయంలోను, పట్టణపు ప్రాకారాల మీద కావలివారును (యెహెజ్కేలు 33:1–6) బూరలు ఉపయోగించిన విధానాన్ని వివరించడానికి సిద్ధపడు (యెహోషువ 6).
4. ఏడు బూరల ఉద్దేశాల్లో ఒకటి (ప్రాథమిక ఉద్దేశం) హెచ్చరించుటయై ఉన్నట్టు ఈ పాఠం యిచ్చే కారణాలేవి?
5. మొదటి నాలుగు బూరలను నిర్గమకాండంలోని పది తెగుళ్లతో పోల్చుము. ఏ మార్గాల్లో అవి పోలిక కలిగి ఉన్నాయి? ఏ మార్గాల్లో అవి వ్యత్యాసంగా ఉన్నాయి?
6. మొదటి శతాబ్దంలో ప్రకృతిలో ఏ నాలుగు రకాలను జనులు గుర్తించారు? ఆ నాలుగు రకాలు మొదటి నాలుగు బూరలతో సంబంధం కలిగి ఉన్నాయా?

7. మొదటి బూర ఊదినప్పుడు ఏమి జరిగింది?
8. రెండవ బూర ఊదినప్పుడు ఏమి సంభవించింది?
9. మూడవ బూర ఊదినప్పుడు ఏమి సంభవించింది? "మాచిపత్రి" అంటే ఏంటి?
10. నాల్గవ బూర ఊదినప్పుడు ఏమి జరిగింది?
11. ప్రజలను హెచ్చరించడానికి ఈతి బాధలను దేవుడు ఉపయోగించడాన్ని చర్చించుము.
12. ఈతి బాధల ద్వారా దేవుడు మనకు ఏ మూడు సంగతులను బోధింప ప్రయత్నిస్తున్నట్టు ఈ పాఠం ప్రస్తావిస్తుంది? విపత్తులు కొట్టినప్పుడు దేవుడు మనకు బోధింపనుద్దేశించిన యితర సందేశాలను నీవు ఆలోచింపగలవా?
13. ఏ ఈతి బాధకు నీవు అత్యధికంగా భయపడతావు?



బూర ఊదు దూత (8:2, 6)




**మొదటి బూర ఊదబడింది (8:7)**



రెండవ బూర ఊదబడింది (8:8, 9)



మూడవ బూర ఊదబడింది (8:10, 11)



నాల్గవ బూర ఊదబడింది (8:12)